# ఏం స్వాతంత్ర్యం!!

.... ఆయపిళ్ల సత్యనారాయణమూర్తి ....

స్వతంత్రం వొచ్చిందంటే వొచ్చిందని గంతు లేస్తారు. ఏమిటో — నాకేం ఆ చిహ్నాలయిన గోచరించలేదు.

నాకే యేమిటి? నాలాంటి వాళ్లందరికీను. అంటే పెళ్లాం వున్న మగవాడన్న ప్రతి మనిషిన్నీ అంతే!

ఉదయంనుండి నా పాట్లు చూస్తే మీరంతా నవ్వుతారు. మీరందరు నాలాంటి మగాళ్లే గాబట్టి నవ్వినా నాకేం తఖర్లేదు.

ఆదివారంపూటయినా నాకు ఆదివారాన్ని నా స్వాధీనంలో వుంచుకుని ఉపయోగించుకునేందుకు తగ స్వతంత్రంకూడ రాలేదు. ఏం స్వాతంత్ర్యం!!—

సోమవారం ఉదయం లగాయతు ఒక్కొక్క నిముషమే లెక్కించుకుని అట్లా ఆరుదినాలు కష్టించిన అనంతరం సంపాదించుకున్న ఆదివారం నాకు తెలియకుండానే ఇట్టే పోతుంది.

ఆదివారానికి నా ప్రోగ్రాము—

“ఆదివారం పరిపూర్ణమైన విశ్రాంతికని ఇచ్చారు. అందువల్ల ఉదయం 8½ వరకూ నిద్రనుండి లేవకూడదు. మెలుకువ వచ్చినా కన్నులు మూసుకుని పక్కమీదనే పడుకోవాలి.

“తొమ్మిదిన్నరకు తాపీగా కాలకృత్యాలు నిర్వర్తించుకుని—

“10½కు కాఫీ—

“ఆ తరువాత కనీసం 11 (పదకొండు) గంటలకు పఠనమందిరంలో పత్రికలు తిరగెయ్యాలి.

“1½ గంటలకు భోజనం—

“అనంతరం శయనం—

“3 గంటలవరకూ నిద్ర లేకపోయినా సరే— ప్రక్కమీద కన్నులు మూసుకుని పరిపూర్ణమైనటువంటి విశ్రాంతి తీసుకోవాలి!

“రెండు నెలలబట్టి ఊహించుకుంటున్న కథను రాసేయాలి.

“వాసు 6 గంటలకు కలవమన్నాడు.

“సుందరంగాడు కొండవేపుకి వాహ్యాళి రమ్మన్నాడు. బహుశా ఈ మధ్య వాడు రాసిన మహాప్రబంధం చదివి వినిపిస్తాడు కాబోలు.

“రాత్రి 8 గంటలకు మా ‘లీగు’ మీటింగు “ఆడవాళ్ల హక్కులు” గురించి. నేను ప్రెసిడెంటును కూడ కాబోలు...”

రోజూ ఉదయం ఆరుగంటలకు తెలివివచ్చేది. ఆదివారం అయ్యేటప్పటికి కోటలో నగారా వాయించినట్టు నాలుగ్గంటలకే మెలుకువ వస్తుంది. అయినా ప్రోగ్రాము ప్రకారంగా 9½ వరకూ విశ్రాంతి తీసుకుని తీరాలి!

6½ అయ్యేటప్పటికి మేలుకొలుపులు ఆరంభం. అవి ఎట్లా ఆరంభిస్తాయంటే—

నిద్దరలోవున్న సీతామహాదేవిని కాకాసురుడు రక్తాలొచ్చేటట్టు పొడుచుకు తిన్నట్టు వుంటై.

“తెల్లవారి ఝాము పొద్దెక్కింది. ఎక్కడి నిద్దరోగాని ఈయనిది.

“..........”

“కాస్త ఆదివారంనాడయినా తొందరగా లేచి ఓ స్నానం, ధ్యానం...అయ్యో! మరి వెళ్లొస్తొన్న కొద్దీ...

“............”

“మనిషయింతర్వాత చెప్పగానే వినిపించుకోవాలి.

“ప్రక్కింటి విశ్వంగారు ఏ ఝామాయి లేచి ఆమె వంటకు కర్రకూడ అందజేస్తున్నారు.”

“............”

* ఆనందవాణి

# రేషనుకార్డులు కలవారికి

మీ రేషను కార్డులను తక్షణం సరిచేయించుకొనుడు. చనిపోయిన లేక పట్టణమునందు లేనివారి పేర్లను మీ రేషనుకార్డులనుండి తీసివేయండి.

మీరు సరిగా తీసికోవలసిన రేషనులు మాత్రమే తీసికొనుడు.

## కల్తీలను లేకుండ చేసికొనుడు ఆహారకొరతను మాన్పండి

మదరాసు గవర్నమెంటువారిచే ప్రకటింపబడినది.

DJK7346

రోజూ ఆఫీసరుగారి చీవాట్లకు అలవాటుపడ్డ నా రాతిగుండె ఆదివారంనాడు మా ఆవిడ చీవాట్లకు అలవాటు పడిపోయింది.

అందువల్ల మొండికెత్తి (చేసేది లేక) అట్లానే ఇష్టమొచ్చినట్టు తిట్టుకో అని (మొండి కెత్తిన మొద్దు కుర్రాడు మేష్టరు పేముబెత్తానికి చేతిని వొడ్డినట్టు) కదలకుండా పడుకోవడం అభ్యాసం చేసుకున్నాడు.

"నా తిరగని మొండితనానికి ఆమె దగ్గరకు వచ్చి సామంభేద సాధించటానికి ప్రయత్నాలు.

"చూడండి అవతల కాఫీ చల్లారిపోతూ వుంది. ఫలహారంకూడా చేశాను. లేవండి.''

"............"

"వోట్లో పడేసుకుని మళ్లా పడుకున్నందుకు కాని లెండి. ఆదివారమేగా. మీ ఇష్టం!''

ఇట్లా లేచేవరకూ తిన్నేయుటమే!

ఆమె యిచ్చిన హామీని ఆసరాగా తీసుకుని లేచి కాస్త అన్నీ త్వరగా కానిచ్చి కాఫీ ఫలహారాలు కానిచ్చేసరికి—

"అలా వొక్కమాటు బజారుకు వెళ్ళిరండి. కాయగూరల్లేవు. వేగం తెచ్చేసినట్టయితే వొండి పెట్టేస్తాను. తిని, పెందరాడే హాయిగా నిద్రోదురు గాని.''

ఇల్లాగ...

ఏం చేయడం...

భోజనం అయిన అనంతరం—

"అప్పుడే తేన్చుకుంటూ గదిలోకి దారితీస్తున్నారు. ఒక్క నిముషం ఆగండి. ఆ చంటివాడిని తీసైనెగాని నేనెల్లా తిండి తినడం ఒక్క అయిదు నిముషాలు భుజంమీద వేసుకోండి. చప్పున తేమ్చుకుని వచ్చేస్తాను."

ఆడవాళ్లు చక్కబాటు(సాపాటు) "చప్పున" అంటే ఎంతవరకో మీరే వూహించండి.

ఇంతకూ మనం నిద్రపోవడం వాళ్లకు సుతరామూ ఇష్టంలేదనే నా వూహ. కాకపోతే— మామూలు ఆఫీసు రోజుల్లో—నేనేం—ఈ చంటి వెధవని—ఆమె చక్కబాటప్పుడు ఎత్తుకున్ని ఎరుగుదునేం?

ఆమె చక్కబాటనంతరం

రెండు తమలపాకులిచ్చి, ప్రేమ పొంగేటట్టు "మిమ్మల్ని చాల శ్రమపెట్టాను...అయిన ఆలశ్యం ఏలాగు అయింది. ఇప్పుడే పొయ్యిమీద రెండు మెతుకులు ఉడికించేస్తాను.

## ఆనందవాణి పోస్టుబాక్సు నెంబరు

# 1583

చందాదారులు, వ్యాసకర్తలు, ఏజెంట్లు తాము ఆనందవాణికి వ్రాసే ఉత్తరాల చిరునామాలో పై నెంబరును తప్పక ఉదాహరించవలెను. లేనిచో మాకు ఆ జాబులు చేరడం ఆలస్యం జరగవచ్చు.

—మేనేజరు

...మేటనీ మంచి 'షో' వుందిట! కాస్త వేళ వుండగా బయల్దేరి, అలా బజారులోంచి వెళదాం.

చిట్టిగాడికి 'జుబ్బా' కొనాలి.

నా కాలికి జోడు [illegible].

మీరయితే చిన్నదో, పెద్దదో కొనేస్తారు. ఆమె ఒక్కొక్క ఆశయాన్నే తెలియపరుస్తూ వుంటే శిథిలమైన గోడమీద తాపీవాడు ఒక్కొక్క మంటిముద్దనే కొట్టి గోడ కట్టేటట్టు నా హృదయం కొట్టుకుపోతూంటుంది.

అంతటితో ఆగుతుందా?

"బియ్యం ఉడికేలోగా ఈ చంటి నిద్రపోతాడు. ఆ రెండు నిముషాలు అట్లా బుజంమీద వేసుకుంటే సరి."

ఇట్లా అవుసరం వచ్చినప్పుడు బ్రతిమలాడ్డం, లేనప్పుడు చీవాట్లేయడం.

ఈమాదిరీ మగవాడి బానిస బతుక్కి స్వాతంత్ర్యం వచ్చిందంటారు. ఏం స్వాతంత్ర్యం?!

ఎలాగయితేనేం మొత్తానికి పెళ్ళాం కార్యసాధకురాలనాలి. అలా కాదన్న వొక్క మగవాడు రండీ చూదాం!

మగవాడు పాతిక సంవత్సరాలకి

కాయితాల కట్టలు మోయడానికి సిద్ధపడ్డట్టే.

ఆదివారంనాడు

శెలవు రోజున

ఇంట్లో మోయటానికి ఈ చంటీలు (పిల్లలు) సిద్ధంగా కాచుకుంటారు.

ఈ చంటిపిల్లలు కాస్త ఎడపడితే

తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్టు ఆరేళ్ళు నిండినా, పదేళ్ళు నిండినా.

వాయిదాలు పడుతూ పడుతూ పాపం పెరిగినట్టు పెరిగి గుమాస్తా బుజంమీద దస్తావేజుల కట్టల్లాగ.

వీళ్ళు (ఈ పకళ్ళ చేతిపిల్లలు) తండ్రి తల మీద.

కాళింగమర్దనం చేస్తోవుంటారు.

ఇంట్లోనే కాకుండా అప్పుడప్పుడు ఇతరుల చీవాట్లకుకూడ గురి అవుతూవుండాలి ఈ ఆడవాళ్ళద్వారా.

ఇంక పెళ్ళిళ్ళల్లోనూ మొదలయిన కార్యాల్లో ఆడవాళ్ళకు సమస్తమయినటువంటి హక్కులూ (ముఖ్యంగా డబ్బు వాక్స్వాతంత్ర్యం) అప్పజెప్పి మగవాళ్లు అస్వతంత్రులై బానిసలుగా వుండవలసిందే!

లేకపోతే నలుగురి నోటంటా చీవాట్లుతప్పవు.

వీళ్లు పెనకూర్చున్న మూడు రోజులూ మగవాడికి మూడు యుగాలు! వంటపొయ్యి ఛార్జి పుచ్చుకున్నతర్వాత ఆడవాళ్ళిచ్చిన పురమాయింపులు ఆ భగవంతునికెరుక!

ఆవతల బజారు, ఇవతల ఇల్లు. రెండూ చక్కబెట్టుకోవాలి.

వంట—మంట—చంటి

ఆ మూడు రోజులూ మగవాడి పెంటలు!

వారం రోజులకు వచ్చే వొక్క ఆదివారం నాడు ఒక్క అరగంట సాహిత్యసేవకు అవకాశం దొరకనివ్వని ఈ అర్ధాంగులు.

చక్కా ఆ మూడురోజుల్లోనూ "భీరువాడు" రైల్వే సాహిత్యబంధాన్ని తిరగేస్తారు. హాయిగా నిష్పూచీగా—

రెండో పెళ్ళి పెళ్లాంగాని వుంటే ఇంక చెప్పాలా ఆ స్వాతంత్ర్యం!

ఒకొక్కప్పుడు.

ఇల్లాళ్లు కోపాలొచ్చి, అలిగి సత్యాగ్రహం చేస్తారు.

అప్పుడు.

కేవలం పాదపూజకు దిగితేనేగాని సాధకానికి రారు!

ఈ విషయంలో పాపం! మగవాడు ముల్లు మీద అరటాకే.

మగవాడేమయినా మాటలన్నా ఆడది సత్యాగ్రహం చేస్తుంది, తనకు కోపం వచ్చినా సత్యాగ్రహం అవలంబిస్తుంది.

ఎటొచ్చీ మగవాడు అడకత్తెర మధ్య పోక చెక్క!

మా అత్తగారు పడే పదిమాట్లు ఉత్తరం రాస్తే మా ఆవిడను తీసుకుని బయలుదేరాను. హాయిగా ఓ పద్రోజులపాటు అత్తగారింట్లో భోగం అనుభవిద్దామని.

రెండురోజుల ప్రయాణం అనంతరం స్టేషన్ చేరుకున్నాం. అత్తగారొచ్చి కూతుర్ని చేర దీసుకుంది.

నేను సామానులు దింపించి, కాస్త లొంగిన నడుమును నిటారుగా ఎత్తి నిలుచుండేసరికి.

"అరేమిషోయి! అట్లా నించుంటావ్! పాపం అమ్మాయి రెండురోజులు రైల్లో నిద్ర తిండి లేక పడివుంది. తొందరగా సామాన్లు బండీలో పడేయించూ" అంది అత్త!

నేను అక్కడకు కష్టించినట్టుగ, రైల్లో బాగా తిండి, నిద్ర దొరికినట్టుగ!

మీకు తెలీనూ ఈ రోజుల్లో రైళ్ళల్లో పడక సౌఖ్యం! అందులో మగవాళ్ళ పెట్టెల్లో!

మా అత్త అలా అన్నప్పుడు, మా ఆవిడ తనలో తను ఆనందించకపోతే, నా తరఫున ఒక్క పిసరు సాక్ష్యం పలికితే కొంత బావుండేది.

ఎందుకు పలుకుతుంది—

మనని ఎవరయినా చీవాట్లేస్తున్నప్పుడు వాళ్లకు మరీ ఆనందం ప్రవహిస్తుంది.

అర్ధాంగులుగాని చదువుకుని, మనతోపాటు ఆఫీసుల్లోకి వస్తే, ఆఫీసరు వేసే చివాట్లకు మగవాడు ఏడుస్తోవుంటే వీళ్లు కడుపునిండా పడనవ్వుకుంటారు గాబోలు!

క్లాసులో కుర్రాణ్ణి మాస్టరు శిక్షిస్తూన్నప్పుడు పక్క బెంచీలమీద అమ్మాయిలు కిలకిల నవ్వినట్టు!

ఇంటా బయటా ఇంత అస్వాతంత్ర్యం, మగవాడి నెత్తిమీద తాండవమాడుతూవుంటే, స్వాతంత్ర్యం వచ్చిందని గోలచేస్తారు. ఏం స్వాతంత్ర్యం!